RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 13 | సంచిక : 68 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 31 శనివారం,మే,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## టి.ఎస్.యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన బడిబాట ప్రచార జాతా





- **పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిద్దాం నాణ్యమైన విద్యను అందిద్దాం**
- **జై శివారెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు**
- **ప్రభుత్వ పాఠశాలలోనే సామగ్రా వికాసం**

మేడ్చల్ మే 30(నగర నిజం) మేడ్చల్ మండల పరిధిలోని నూతన్ కల్ గ్రామంలో శుక్రవారం రోజు టి.ఎస్.యు.టి.ఎఫ్ సంఘం ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జై శివారెడ్డి మాట్లాడుతూ సర్కారు పాఠశాలలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు టీ.ఎస్.యూ.టీ.ఎఫ్ ఆధ్వర్యంలో తెలంగాణవ్యాప్తంగా తలపెట్టిన 'బడి బాట ప్రచార జాతా' మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ చేపట్టిన కార్యక్రమాన్ని నూతన్ కల్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం ముందు జెండా ఊపి ప్రారంభించారు.

- **ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ**

ప్రభుత్వ పాఠశాలల్లోనే సరియైన శిక్షణ పొందిన టీచర్లు ఉంటారని, పెద్ద పెద్ద తరగతి గదులు, విద్యార్థులు ఆడుకోవడానికి విశాలమైన మైదానం ఉంటుందని. అందువల్ల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గుచూపాలని. తద్వారా నాణ్యమైన విద్యను ఉచితంగా పొందవచ్చు అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు. వ్రాత పుస్తకాలు. ఏకరూప దుస్తులు. ఉచితంగా ఇస్తారన్న సంగతి గుర్తు చేశారు. ఇవే కాకుండా విద్యార్థులకు రుచి కరమైన మధ్యాహ్న భోజనం, వారానికి 3 సార్లు గుడ్లు, రాగిజావ తదితర పౌష్టికాహారం అందిస్తారు. పిల్లల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడతాయి. జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు

- **పిఎసిఎస్ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి మాట్లాడుతూ**

ఆలయం, మసీదు, చర్చిల నిర్మాణం కోసం ఒక్కటిగా కదిలే ప్రజలు ఊరి బడి కోసం కూడా ఏకం కావాలి. ప్రతి ఇంటికీ వెళ్లి ఆ ఇంట్లోని పిల్లల్ని గవర్నమెంట్ స్కూల్లో చేర్పించాలి. టీ.ఎస్.యూ.టీ.ఎఫ్ శ్రేణులు 3,రోజుల పాటు ఈ ప్రచారం నిర్వహిస్తారు. సర్కారు పాఠశాలల్లో కూడా ఇంగ్లిష్ మీడియం ఉందని, పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని, పెద్ద చదువులు చదివిన టీచర్లు ఉంటారని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.

- **మాజీ విద్యా కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ**

ప్రైవేట్ విద్యా సంస్థలు పిల్లల తల్లిదండ్రుల ఆకాంక్షలను వ్యాపారంలా చూస్తూ సొమ్ము చేసుకుంటున్నాయి. ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ పాఠశాలల మాదిరిగానే మంచి విద్య అందిస్తున్నాయని పలు సర్వేలు చెబుతున్నాయి. ప్రైవేట్ స్కూల్స్ వల్ల తల్లిదండ్రులు తమ సంపాదనలో సగానికి పైగా తమ పిల్లల చదువుల కోసమే ఖర్చుచేయాల్సి వస్తోంది. అందువల్ల ప్రభుత్వ బడులను ప్రోత్సహించాలి. అవి మూతపడితే సొసైటీకే నష్టం. కాబట్టి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉంది అన్నారు.

- **ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ మాట్లాడుతూ**

ప్రభుత్వం అమలుచేస్తున్న 'మన ఊరు-మన బడి', అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌలిక సదుపాయాల కల్పన మెరుగైంది. ప్రైమరీ పాఠశాలలో ఎల్కేజీ, యూకేజీ, నర్సరీ క్లాసులను ప్రారంభించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఏఐ బేస్డ్ టీచింగ్, డిజిటల్ క్లాస్ రూమ్లు, లైబ్రరీ, ల్యాబ్లతోపాటు గేమ్స్, స్పోర్ట్స్ తదితరాలతో అద్భుతమైన వాతావరణం, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధ, స్కిల్స్ కలిగిన టీచర్లతో ఒత్తిడి లేని చదువుప్రభుత్వ పాఠశాలల్లోనే అందిస్తున్నారు. పిల్లల మానసిక ఆరోగ్యం, పర్సనాలిటీ డెవలప్మెంట్కి అనువుగా గవర్నమెంట్ స్కూల్స్ తయారవుతున్నాయి. విద్యా వసతుల కల్పనకు సర్కారుపై ఒత్తిడి తెస్తే బడి తప్పనిసరిగా బాగుపడుంది గుర్తు చేశారు ఈ ప్రచార కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జై శివారెడ్డి, జనరల్ సెక్రెటరీ మదన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మైపాల్ రెడ్డి, నేతలు, కుమారస్వామి, పురుషోత్తం,నూతనకల్ గ్రామ నాయకులు డబ్బిల్ పూర్ పిఎసిఎస్ చైర్మన్ సద్ది సురేష్ రెడ్డి మాజీ విద్యా కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాథమికున్నంత పాఠశాల ఉపాధ్యాయులు,మాజీ సర్పంచులు బాల్ నరసింహ, వరలక్ష్మి అశోక్ గౌడ్, కవిత జీవన్,మండల కో ఆప్షన్ నెంబర్ రుక్సానా యూనిస్ పాషా, విద్యా అభిమానులు గ్రామ నాయకులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని తెలుసుకున్న గ్రామ నాయకులు పార్టీలకు అతీతంగా పాఠశాలకు అవసరమైన ఉపాధ్యాయులు గాని మౌలిక వసతులు గాని కల్పిస్తామని తెలియజేయడం జరిగింది, నూతనకల్ గ్రామంలో విద్యార్థినీ విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించుటకు కృషి చేసినటువంటి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల బృందానికి గ్రామ నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది

## అబ్దుల్లాపూర్ మెట్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

## నకిలీ విత్తనాలు, ఎరువులు, మందులు విక్రయించే వారిపై కఠిన చర్యలు







అబ్దుల్లాపూర్ మెట్ / నగరనిజం: అబ్దుల్లాపూర్ మెట్ రైతు వేదికలో, హయత్ నగర్ మండల పరిధిలోని గుర్తింపు పొందిన డీలర్లకు విత్తనాలు, ఎరువులు, క్రిమిసంరక్ష మందులపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. వానాకాలం 2025 పంటల సాగుపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ సమావేశం వ్యవసాయ శాఖ మరియు పోలీస్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వ్యవసాయ శాఖ అధికారి (ఏడిఏ)ఎం. సుజాత మాట్లాడుతూ, నకిలీ విత్తనాలు, ఎరువులు, మందులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తప్పవని, పిడి యాక్టులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.డీలర్లు వ్యాపార ప్రయోజనాల కోసం రైతులను మోసం చేయొద్దని, తమ దృష్టికి నకిలీ విత్తనాల విక్రయం జరిగిందని వస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, మందులు విక్రయించినట్టు తేలితే నాన్ బెయిలబుల్ కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. ప్రభుత్వ నియమ నిబంధనలను పాటిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, మందులు అందించాల్సిన బాధ్యత డీలర్లది అని వివరించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాలున్నప్పుడు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. రాబోయే వర్షాకాల సీజన్ కి విత్తనాలు, ఎరువులు, మందులు కొనుగోలు చేసే రైతులు తప్పనిసరిగా గుర్తింపు పొందిన డీలర్ల వద్దే కొనుగోలు చేయాలని, నకిలీ డీలర్ల వద్ద కొనుగోలు చేస్తే పంటలకు నష్టం కలిగే అవకాశం ఉందని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు, మందులపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. పోలీస్ వ్యవసాయ శాఖల సమన్వయంతో నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.రైతులు ఆరుగాలం కష్టపడి పండించే పంటలు నకిలీ విత్తనాల వల్ల నష్టం చెందకూడదని, అందువల్ల ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ అవగాహన సదస్సు ద్వారా సూచించారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ వ్యవసాయ అధికారి పల్లవి,పోలీస్ ఆదికారులు, వ్యవసాయ అధికారులు, డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ





కొల్లాపూర్ మే 20( నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) వీపనగండ్ల మండల కేంద్రంలో పెబ్బేటి శివ భారతి వివాహ వేడుకలో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జూపల్లి అరుణ్. తదనంతరం సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల మండల కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు మాజీ జడ్పీటీసీ రవి



కొల్లాపూర్ మే 30( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పానగల్ మండలం బుసిరెడ్డిపల్లి గ్రామంలో అయ్యప్ప వారి పెండ్లిపిలుపు సందర్భంగా కోమారి వెంకటయ్య ఆహ్వానం మేరకు వారి యొక్క ఇంటికి వెళ్లి నూతన వధూవరులు అయినటువంటి శివ- శైలజ ను ఆశీర్వదించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వాల్మీకి నాయుడు, జల్మనాయుడు,పి ఏ సి ఎస్ డైరెక్టర్ ఉస్మాన్, మాజీ ఉపసర్పంచ్ మహేష్, బాలరాజు, పోచమోని రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## సులిగిరి వివాహ వేడుకల్లో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ బీసీ నాయకులురఘుప్రోలు చంద్రశేఖర చారి



కొల్లాపూర్ మే 30 (నగరనిజంప్రతినిధి ఎర్రం నాగేంద్రం) కొల్లాపూర్ నియోజకవర్గంలో పెంట్లవెల్లి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన పెళ్లి కుమారుడు సులిగిరి విష్ణు వర్ధన్ ఆహ్వానం మేరకు విష్ణు వర్ధన్ - వైష్ణవి వివాహ వేడుకల్లో పాల్గొని అక్షింతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుట్ట పాగ చిన్న రాములు బత్తుల కురుమయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

